# ఉద్యాన పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఈనాడు, హైదరాబాద్: జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వ్యక్తులు లేదా సంస్థల ఆధ్వర్యంలోని ఉత్తమ ఉద్యానాలకు పురస్కారాలు అందజేయనున్నట్లు రాష్ట్ర ఉద్యానవన శాఖ తెలిపింది. జనవరి 10 నుంచి 20వ తేదీ వరకు పబ్లిక్ గార్డెన్స్‌లోని ఆ శాఖ కార్యాలయంలో 7వ గార్డెన్ ఫెస్టివల్, మొదటి అర్బన్ ఫార్మింగ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. పురస్కారాల దరఖాస్తులను జనవరి 2వ తేదీ నుంచి శాఖ కార్యాలయంలో తీసుకోవచ్చని, అదే నెల 9వ తేదీ లోగా సమర్పించాలని పేర్కొన్నారు. వివరాలకు 7997724973, 7997724975 7997724919, 7993381999, 9959902664.